

ఊపందుకున్న ప్రచారం

- అభ్యర్థులు బిజీబిజీ
- కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఐక్యతారాగం
- పార్టీల మద్దతుతో బీజేపీ, బీఆర్ఎస్

మంచిర్యాల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వివిధ పార్టీల నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచారంలో వేగం పెంచారు. నిత్యం ప్రజల్లోకి వెళ్తూ తమ ఉనికిని చాటేందుకు తాపత్రాయపడుతున్నారు. ఎండలను కూడా లెక్క చేయడకుండా శుభకార్యాలు, పర్వ దినాలకు హాజరవుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పార్ల మెంటు నియోజక వర్గంలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పరిధిలో ప్రచారం ముమ్మరం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు కొప్పుల ఈశ్వర్, గొమాస శ్రీనివాస్, గడ్డం వంశీ కృష్ణలు గెలుపే లక్ష్యంగా ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఏడు పర్యాయాలు కాకా వెంకట స్వామి ఎంపీగా ఎన్నికయ్యారు. అనంతరం కాంగ్రెస్ నుంచి కాకా తనయుడు గడ్డం వివేకానంద ఒకసారి, రెండు సార్లు తెలుగుదేశం నుంచి డాక్టర్ సుగుణకుమారి, టీఆర్ఎస్ నుంచి బాల్క సుమన్, వెంకటేష్‌నేత ఒక్కో పర్యాయం ఎన్నికయ్యారు.

ఎమ్మెల్యేల అండతో...



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా చెన్నూరు ఎమ్మెల్యే వివేకానంద కుమారుడు గడ్డం వంశీకృష్ణకు ఎమ్మెల్యేల సహకారమే ప్రధానాంశం కానుంది. వంశీ కృష్ణ కాకా వెంకటస్వామి మనవడిగా పార్లమెంట్ ఎన్నికల బరిలో దిగుతున్నారు. వారసత్వంగా వచ్చిన అవకాశంతోనే ఆయన ప్రత్యక్ష ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల ఎమ్మెల్యేలు ఐక్యతా రాగం చాటుతుండటంతో వంశీకృష్ణకు మేలు చేకూరుస్తుందనే ప్రచారం జరుగుతోంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అధ్యక్షతన కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా ఇటీవల రెండు దఫాలుగా సమావేశమై పార్టీ అభ్యర్థికి మద్దతు పలకాలనే నిర్ణయానికి వచ్చారు.

గతానుభవంతో ఎన్నికల బరిలో....



బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న కొప్పుల ఈశ్వర్ గతానుభవంతోనే ప్రజల మధ్యకు వెళ్తున్నారు. ధర్మపురి అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పలు మార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అనుభవం ఈ శ్వర్‌కు ఉన్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రి పదవిని అలంకరించిన ఆయనకు బడుగు, బలహీన వర్గాల ప్రజల మద్దతు ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందగా బీఆర్ఎస్ అధిష్ఠానం పార్లమెంట్ బరిలో నిలిపింది. పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి తనదైన శైలిలో ప్రజలతో మమేకం అవుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

బీజేపీ అండదండలతో...



బీజేపీ అభ్యర్థిగా పార్లమెంటు ఎన్నికల బరిలో నిలుస్తున్న గొమాస శ్రీనివాస్ పార్టీ అండదండలతో ముందుకు సాగుతున్నారు. నిత్యం ప్రజలతో మమేకం అవుతున్నారు. గొమాస శ్రీనివాస్ గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఇటీవల బీజేపీలో చేరి టికెట్ సాధించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణలో కనీసం పది సీట్లు గెలవాలనే లక్ష్యంతో ఉంది. ఇందులో భాగంగానే పెద్దపల్లి సీటును ప్రతిష్ఠాత్మ కంగా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్రమోదీకి ప్రజల్లో ఉన్న చరిష్మా గొమాస గెలుపునకు తోడవుతుందనే ప్రచారం సాగుతోంది.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ఏసీసీ, ఏప్రిల్ 11 : ఎస్ఏ 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులకు ఈ నెల 15 నుంచి 22 వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష ప్రశ్నపత్రాలను మండలాల్లోని కస్టోడియన్ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ప్రశ్నపత్రాల లీకేజీ, మాస్ కాపీయింగ్‌కు పాల్పడే వారిపై, పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు ప్రశ్నపత్రాల లీకేజీకి పాల్పడితే పాఠశాల గుర్తింపును రద్దు చేస్తామన్నారు. ఎంఈవోలు పరీక్షలు పకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. ఈ నెల 23 వరకు మూల్యంకనం పూర్తి చేసి ప్రోగెస్ కార్డులు అందజేయాలన్నారు. ప్రశ్న పత్రాలకు సంబంధించిన సహాయం కోసం 9490092767లో సంప్రదించాలన్నారు.

పంచామృతాభిషేకం



నస్పూర్, మార్చి 11: శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీరాంపూర్ కాలనీలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో పూజారులు కొమ్మెర సత్యనారాయణ, విజయ్‌శర్మల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలతో పాటు స్వామి వారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. మల్లెతుల రాజేంద్రపాణి, సురేష్, శ్రీనివాస్ దంపతులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

గమ్మత్తు

- గంజాయి మత్తుకు బానిసవుతున్న విద్యార్థులు
- రాత్రి సమయంలో మత్తులో విద్యార్థుల గొడవలు
- పట్టించుకోని కళాశాల అధ్యాపకులు

బెల్లంపల్లి, ఏప్రిల్ 11: గంజాయి మత్తుకు యువత, విద్యార్థులు బానిసవుతున్నారు. బెల్లంపల్లి పట్టణంలోని ఒక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మత్తుకు బానిసయ్యారు. ఆ వ్యసనంలో విద్యార్థులు దారి తప్పుతున్నారు. విద్యార్థులే లక్ష్యంగా కొందరు దళారులు గంజాయిని సరఫరా చేస్తున్నారు. రాత్రి సమయాల్లో కళాశాల విద్యార్థులు పరి సర ప్రాంతాల్లోనే సిగరెట్లలో గంజాయి నింపుకుని తాగుతున్నారు. విద్య నేర్చు కోవాల్సిన వయస్సులో గంజాయి మత్తులో తూలుతూ ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారు. క్రమశిక్షణ రాహిత్యం, గంజాయి సేవనంపై ఇటీవల ప్రిన్సిపాల్ కొందరు విద్యార్థులను సస్పెండ్ చేసినా మార్పు రావడం లేదు. కళాశాల పరిసర ప్రాంతాల ప్రజలు విద్యార్థులు సిగరెట్లు, గంజాయి తాగుతూ భయాందోళనలకు గురి చేస్తున్నారని రెండు రోజుల క్రితం ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. కళాశాల నిర్వహకులు పర్యవేక్షణ కొరవడడంతోనే విద్యార్థులు ఆడిందే ఆట, పాడిందే పాటగా మారింది.

దారి తప్పుతున్న విద్యార్థులు

బెల్లంపల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పట్టణ శివారులో ఉంది. ఇందులో బాలురు, బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. కళాశాలలో హాస్టల్ వసతి కూడా ఉంది. హాస్టల్ విద్యార్థులు రాత్రి సమయంలో బయటకు వెళ్లవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ వార్డెన్‌తో పాటు అధ్యాపకులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఇష్టారీతిన రాత్రి సమయంలో బయటకు వెళ్తున్నారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కొన్ని పనిచేయడం లేదు. కొన్ని నెలల క్రితం గంజాయి తాగుతూ పట్టుబడిన ఆరుగురు విద్యార్థులను ప్రిన్సిపాల్ సస్పెండ్ చేశారు. కళాశాల సిబ్బంది సైతం విద్యార్థులను పట్టించుకోకపోవడం వారిపై పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు రాత్రి వేళల్లో బయటకు వస్తున్నారు. కొందరు విద్యార్థులు గోడలు దూకుతూ బయటకు వచ్చి మరీ గంజాయి తాగుతున్నారు.



కళాశాల విద్యార్థులే లక్ష్యంగా...

పట్టణంలో కొందరు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులే లక్ష్యంగా సరఫరా చేస్తున్నారు. మొదట కొందరు విద్యార్థులకు గంజాయి ఉచితంగా ఇచ్చి బానిసైన తర్వాత డబ్బులకు విక్రయిస్తున్నారు. రాత్రి సమయంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ చుట్టూ ఈ తతంగం నడుస్తోంది. కొందరు విద్యార్థులు హాస్టల్ గదుల్లో సైతం గంజాయిని నిల్వలు ఉంచుకున్నట్లు తెలుస్తుంది. ఈ తతంగమంతా కళాశాల అధ్యాపకులకు తెలిసినా ఏమి చేయలేని దుస్థితి నెలకొంటుంది. కొన్ని రోజుల క్రితం ఓ విద్యార్థిని పుట్టిన రోజు వేడుకల సందర్భంగా రాత్రి సమయంలో కేక్ కట్ చేయగా అధ్యాపకులు మందలించడంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. ఈ విషయంపై కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు అధ్యాపకులపై కేసులు నమోదయ్యాయి. నాలుగు రోజుల క్రితం గంజాయి మత్తులో ఇద్దరు విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన బయటకు రావడంతో వారిని హాస్టల్ నుంచి సస్పెండ్ చేశారు. అధ్యాపకులు, పోలీసులు గంజాయి వ్యవహారంపై దృష్టి సారించాలని పలువురు పేర్కొంటున్నారు.

విద్యార్థులను పర్యవేక్షిస్తున్నాం: రవీందర్, ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్

కళాశాల విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. రాత్రి సమయంలో విద్యార్థులు పుస్తకాల కోసం, స్కాలర్‌షిప్ బయోమెట్రిక్ కోసమని బయటకు వెళ్లి వస్తున్నారు. విద్యార్థుల్లో మార్పు కోసం క్రమ శిక్షణ రహిత చర్యల కింద సస్పెండ్ చేస్తున్నాం. విద్యార్థులు గంజాయి సేవిస్తున్నారని తమ దృష్టికి రాలేదు.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి







రామకృష్ణాపూర్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, మంచిర్యాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, చెన్నూర్‌లో పూలే దంపతుల విగ్రహాలకు నివాళి

ఏసీసీ, ఏప్రిల్ 11: విద్యావేత్త మహాత్మాజ్యోతిరావుపూలే జయంతిని జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బీసీ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే విగ్రహానికి స్థలం కేటాయించాలని కోరారు. మల్లేష్, లక్ష్మణ్, రమేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. సంఘం కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి గుర్రాల రాజవేణు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త పూలే అని అని పేర్కొన్నారు. అంటరానితనం, మహిళల విద్య కోసం కృషి చేసిన మహనీయుడు అన్నారు. కిరణ్, తిరుపతి, దుర్గయ్య, ఆగాచారి పాల్గొన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేరాల వంశీ, కార్తీక్, శ్యాం ప్రసాద్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: మహాత్మాజ్యోతిరావుపూలే ఆశయసాధనకు కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ నీలకంటేశ్వర్‌రావు పేర్కొన్నారు. పూలే జయంతిని చార్వాక ట్రస్టు హాలులో నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజేశం, అబ్దుల్ రహీం, జయరావు, మల్లేష్, రాజు, సుమలత పాల్గొన్నారు.

బెల్లంపల్లి: పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని మాదిగ హక్కుల దండోరా నాయకులు నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణాధ్యక్షుడు శివాజీ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు, ఉపాధ్యక్షుడు రమేష్, బానయ్య, శివాజీ, సారయ్య, రాజం పాల్గొన్నారు.

జన్నారం: మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిబాపూలే జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. భరత్‌కుమార్, లక్ష్మణ్ వర్మ, నరసింహులు, చంద్రయ్య, గంగాధర్, గంగయ్య, భాస్కర్‌గౌడ్, రవి పాల్గొన్నారు.

జైపూర్: బడుగు బలహీన వర్గాల విద్యాప్రదాత మహాత్మాజ్యోతి రావు పూలే జయంతిని ఛత్రపతి శివాజీసేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యదర్శి మోర్ల మధుకర్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలేకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని కోరారు. మంతెన ఉదయ్‌కిరణ్, వేముల సాయికిరణ్, సంజయ్, రవితేజ పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు కొండిల్ల శ్రీనివాస్, సకినాల శంకర్, వేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ అభ్యున్నతికి, ప్రజల సంక్షేమానికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభివృద్ధికి పోరాడిన వ్యక్తి పూలే అన్నారు. నాయకులు పాత వీరస్వామి, కనకం రవి, మొయ్య రాంబాబు, రాయనర్సు, దీపక్ కుమార్ పాల్గొన్నారు. మార్కెట్ సెంటర్లో కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కనుకుల తిరుపతి,జీడి బాబు, వాసాల శంకర్‌లు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద జ్యోతిబాపూలే జయంతి నిర్వహించారు. ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త, సామాజిక తాత్వికుడు, బాలికల విద్య, మహిళల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజు, రఘునాథ్‌రెడ్డి, గోపతి రాజయ్య, ఒడ్నాల శ్రీనివాస్, కనకరాజు, వేణు, సునీత, కమల పాల్గొన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలో మహాత్మాజ్యోతిబాపూలే జయంతిని దళిత, బహుజన సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. పూలే చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జాడి పోశం, నాయకులు పల్లె మల్లయ్య, గొడిసెల బాపు, చిన్న భీమయ్య, కొమ్ముల బాపు, రాంటెంకి వాసుదేవ్ పాల్గొన్నారు.

తాండూర్: ఐబీ కేంద్రంలో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతిని సీపీఎం నాయకులు నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి రాజారాం, నాయకులు వెంకటరమణరావు, ప్రకాష్, నానయ్య, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: లక్ష్మీపూర్, లింగన్నపేట గ్రామాల్లో జ్యోతిబాపూలే జయంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బోడంకి చందు, వెంకటేష్, తిరుపతి, గంగన్న, స్వప్న, సృజన, అంజలి, హరీష్, పాల్గొన్నారు.

లక్షెట్టిపేటరూరల్: పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో మహాత్మాజ్యోతిబాపూలే జయంతిని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి లచ్చన్న, చాతరాజు రాజన్నలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగపేట, కొమ్ముగూడెం గ్రామాల్లో జయంతి నిర్వహించారు. చిప్పకుర్తి నారాయణ, మహేందర్, నర్సయ్య, తోటపల్లి సతీష్, రవి పాల్గొన్నారు.

భీమారం: పూలే జయంతిని మండల కేంద్రంలో నిర్వహించారు. రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌యాదవ్, మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్‌యాదవ్‌లు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుమార్ యాదవ్, తిరుపతియాద్, రవీందర్‌యాదవ్, మహేష్ యాదవ్, తిరుపతి, రవీందర్ పాల్గొన్నారు.

చెన్నూరు: చెన్నూరు పట్టణంలో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు సూర్యనారాయణ పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ మౌళిగౌడ్, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, మహేష్, రమేష్, రాకేష్, నాగరాజు, సతీష్, నారాయణ, సుశీల్‌కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్, కరీం, సలీం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా రచయితల సంఘం ఆధ్వ ర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. బొడ్డు మహేందర్, మేకల రామస్వామి, అక్షిత, బాపు, పాల్గొన్నారు.







జైపూర్ పూలే వేడుకల్లో ఛత్రపతి శివాజీ సేన సభ్యులు, మంచిర్యాలలో నివాళులర్పిస్తున్న బీసీ జాగృతి నాయకులు, బెల్లంపల్లిలో పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న మాదిగ హక్కుల దండోరా నాయకులు

అడవుల రక్షణ అందరి బాధ్యత



మిట్టపల్లిలో కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఎఫ్‌బీవోలు

జైపూర్, ఏప్రిల్ 11 : అడవుల రక్షణ అందరి బాధ్యత అని ఎఫ్‌బీవోలు విజయలక్ష్మీ, రమేష్‌లు పేర్కొన్నారు. గురువారం మిట్టపల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు అడవుల రక్షణపై అవగాహన కల్పించారు. అడవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అడవిలో చెట్లకు మంటలు అంటుకుంటే అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని, మంటలను ఆర్పేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి, ఏప్రిల్ 11 : బెల్లంపల్లి నియోజకవర్గంలో శుక్రవారం జరిగే మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబులు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు సూరిబాబు, నాతరి స్వామి, మల్లేష్, జయారం, అబ్దుల్, పద్మారెడ్డి, సంజీవరెడ్డి, కొముర‌య్య, సత్యనారాయణ, రాజేశం, కృష్ణ, రాజలింగు, జగన్, స్వామి, కిషన్, నారాయణ, రాజమల్లు, వెంకటి, రాజబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే విరాళం



ఎమ్మెల్యేను కలిసిన రజక సంఘం నాయకులు

దండేపల్లి,ఏప్రిల్ 11: మ్యాదరిపేట పంచాయతీ పరిధిలోని మదాపూర్ శివారులో రజక సంఘం ఆధ్వర్యంలో మాడేలయ్యస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు గురువారం రూ.50,116 విరాళంగా సంఘం నాయకులకు అందజేశారు. నాయకులు మందపల్లి వెంకటేష్, బుచ్చయ్య, రవి, రూపేష్, సుద్దాల రాజారావు, చొప్పదండి రాజేష్ పాల్గొన్నారు.

ద్వారకలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు రూ.25,116 విరాళంను ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. జోగనపల్లి రమేష్, చెరుకు శ్రీనివాస్, సుమన్, శంకర్‌రావు, అరవింద్, శంకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు



పైపులైన్ లీకేజీని పరిశీలిస్తున్న కమిషనర్ సతీష్

నస్పూర్, మార్చి 11: వేసవి కాలం దృష్ట్యా మున్సిపాలిటిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టామని మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ అన్నారు. మున్సిపాలిటీలోని 10, 19 వార్డుల్లో గురువారం పర్యటించారు. జ్యోతి నగర్‌లో పైపులైన్ వాల్ లీకేజీని పరిశీలించారు. అంతరాయం లేకుండా నీరందించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలతో మాట్లాడి నీటి సమస్య గురించి తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్య వస్తే సిబ్బంది తక్షణమే స్పందించాలన్నారు. పైపులైన్లలో లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు మరమ్మతు చేయాలన్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు. నీటి సమస్య పరిష్కారానికి కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ ఎంపీపీ



కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతున్న ఎంపీపీ, ఎంపీటీసీ

కోటపల్లి, ఏప్రిల్ 11: కోటపల్లి ఎంపీపీ మంత్రి సురేఖరామయ్య, బబ్బెరచెలక ఎంపీటీసీ చేకుర్తి సంగీతలు గురువారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్‌కు రాజీ నామా పత్రాన్ని పంపిన కొన్ని గంటల్లోనే బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వెంటనే హైద్రాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటే శ్వర్‌గౌడ్, నాయకులు కాసెట్టి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

WANTED

» SOUS CHEF for Newly Opening Multi -Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual: Degree, Resume : m3344 b@gmail.com

AJB-182035

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

నేడే బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70 - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30 am
జెమిని 70 - మంచిర్యాల 11.00,2.00,6.00,9.00
సాయి డీలక్స్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
జె.పి. సినిమాస్ - చందానగర్ 10.45am
SHIVA SAI FILMS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

PERFECT FAMILY ENTERTAINER
3.5 PAKKAA NEWS | 3 10TV | 3 NTV | 3 FRIDAY WALL
3 INDUSTRY HIT | 2.75 ABP LIVE | 2.75 123 TELUGU | 2.75 SAKSHI
2.75 ASIANET | 2.75 FILMY FOCUS | 2.75 CINE MIRCHI



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 - ఘట్ కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
రాజధాని 70 - దిల్ సుఖ్ నగర్ 2.30,9.30 | కుమార్ - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
అంజలి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | ఇంద్ర పద్మావతి 70 ఎంఎం - కాచిగూడ 2.30pm
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

BLOCKBUSTER RATINGS FOR THE BLOCKBUSTER BOYS
3.5 CHITRA JYOTHY | 3.25 123TELUGU | 3.25 IDREAM POST | 3.25 Y30 RATING | 3 GREAT ANDHRA
3 M9.NEWS | 3 TUPAKI | 3 GULTE | 3 TELUGU 360 | 3 CINE JOSH
3 FILMY FOCUS | 3 INDIAGLITZ | 3 NTV | 3 10TV | 3 FILMI BEAT
3 SAKSHI | 3 WAY2NEWS | 3 ZEE NEWS | 3 ABP LIVE
HIGHEST GROSSER OF MALAYALAM INDUSTRY
మంజుమ్మల్ బాయ్స్ NOW IN THEATRES



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.30,6.30 | సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర 70 ఎంఎం - కర్మన్ ఘాట్ 2.15 pm
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఉపాధ్యాయుడి సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 11: పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్‌లో స్పెషలిస్టుగా విధులు నిర్వహిస్తున్న రాగంపేట చంద్రశేఖర్ అనే ఉపాధ్యా యుడి సస్పెన్షన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు డిమాండ్ చేశారు. గురువారం మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాడుగుల రాములు మాట్లాడుతూ సెయింట్ జాన్స్ స్కూల్‌లో నిర్వహిస్తున్న పదోతరగతి మూల్యాంకనం విధుల్లో భాగంగా బుధవారం స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న రాగంపేట చంద్రశేఖర్‌ను స్పాట్ విధులు, సర్వీసు నుంచి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఫోన్‌లో మాట్లాడు తున్నాడనే కారణంతో అక్రమంగా అన్యాయంగా సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఇలాంటి చిన్న కారణంతో సస్పెండ్ చేస్తే చివరకు ఒక్కరు కూడా స్పాట్ అయ్యే వరకు మిగులరని అన్నారు. చిన్న తప్పులకు పెద్ద శిక్ష వేయడం సరికాదని, కనీసం సంజాయిషీ కూడా కోరకుండా చర్యలు తీసుకోవడమేమిటని ప్రశ్నిం చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్‌రెడ్డి, రాగంపేట చంద్రశేఖరావు, జిల్లా ఉపాధ్య క్షులు ఎన్.బాలయ్య, జానకి, వి.బాల య్య, కార్యదర్శి ఎన్.శ్రీనివాస్, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై స్వామివారల విహారం



అశ్వ వాహనంపై విహరిస్తున్న స్వామి వారు

వేములవాడ, ఏప్రిల్ 11: శ్రీరామ నవరాత్రి ఉత్సవాల సందర్భం గా పార్వతీరాజరాజేశ్వరస్వామి, లక్ష్మీఅనంత పద్మనాభ స్వామివార లు గురువారం అశ్వవాహనంపై విహరించారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న శ్రీరామ నవరాత్రి ఉత్సవాల మూడోరోజు ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు, వేద పండితులు రాజరాజేశ్వర స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సీతారామచంద్ర స్వామికి ఉపనిషత్ ద్వారాభిషేకం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. పరివార, అనుబంధ దేవతలకు అభిషేక ములు నిర్వహించారు. రాత్రి అందంగా అలంకరించిన అశ్వవాహ నంపై పట్టణ వీధుల మీదుగా స్వామివారలను ఊరేగించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



బుచ్చిరాంరెడ్డి(ఫైల్)

గంగాధర/చందుర్తి, ఏప్రిల్ 11: గంగాధర మండలం కురిక్యాల వద్ద ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలి పిన వివరాల ప్రకారం గురువారం రాజన్నసిరి సిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డకు చెందిన నాయిని బుచ్చిరాంరెడ్డి (40) జీవనోపాధి కోసం కొత్తపల్లిలో ఉంటు న్నాడు. ద్విచక్రవాహనం(టీఎస్ 7ఈఎల్6 90 7)పై గురువారం ఉదయం స్వగ్రామ మైన మర్రిగడ్డ గ్రామానికి వచ్చి నర్సింగా పూర్ గ్రామంలో ఉంటున్న కూతరు దగ్గరికి వెళ్లాడు. అ నంతరం కొత్తపల్లికి వెళుతుండగా ఆ సమయంలో కరీంనగర్ నుంచి మధ్యప్రదేశ్‌కు వెళుతున్న ఓ వ్యాను(సీజీ4ఎన్ఎక్స్4779) గంగాధర మండలం కురిక్యాల మూల మలుపు వద్ద బుచ్చిరాంరెడ్డి వాహనాన్ని ఢీ కొట్టిం ది. కిందపడ్డ బుచ్చిరాంరెడ్డి తలకు తీవ్ర గాయమైంది. 108లో కరీం నగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు దర్యా ప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

సెల్‌ఫోన్ కొనివ్వలేదని యువతి ఆత్మహత్య


సాయిష్మ (ఫైల్)

జైపూర్, ఏప్రిల్ 11: జైపూర్ మండలం వేలాలలో సెల్‌ఫోన్ కొనివ్వలే దని యువతి ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. వేలాల గ్రామానికి చెందిన ప్యాగ స్వామి-సారక్క దంపతుల కూతురు సాయిష్మ(18) మంచిర్యాల పట్టణంలోని ఓ ప్రైవేటు కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. సాయిష్మ సెల్‌ఫోన్ పగిలి పోవడంతో కొత్త ఫోన్ కొనివ్వాలని తల్లిని కోరింది. సెల్‌ఫోన్ ఎందుకు పగులగొట్టుకున్నావని తల్లి మందలించింది. అన్నకు అయితే అడగగానే ఏ వస్తువైనా కొనిస్తావు, నాకు కొనివ్వడం లేదని తల్లితో గొడవ పడింది. పత్తి అమ్మిన తర్వాత కొనిస్తానని తల్లి చెప్పడంతో సాయిష్మ మనస్తాపం చెందింది. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన చిన్న కుమారుడు తలుపులు మూసి ఉండడంతో కిటికీలో నుంచి చూడగా సాయిష్మ ఉరి వేసుకొని కనిపించడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. తల్లిదండ్రులు తలుపులు పగులగొట్టి కిందకు దించేసరికే అప్ప టికే మృతిచెందింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అదనపు ఎస్‌ఐ నాగరాజు పేర్కొన్నారు.

కడుపునొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య


నవ్య (ఫైల్)

జన్నారం, ఏప్రిల్ 11: మండలంలోని మురిమడుగు గ్రామానికి చెందిన గద్దల నవ్య (28) కడుపునొప్పి భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నవ్య ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఆర్డీవో కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తోంది. ఆమె కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. ఈ క్రమంలో బుధవారం కడుపునొప్పి ఎక్కువ కావడంతో నొప్పి భరించలేక పురుగుల మందు తాగింది. గమనించిన భర్త శ్రీనివాస్ వెంటనే మంచిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. మృతురాలుకు భర్త, కొడుకు, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అదనపు ఎస్‌ఐ సర్కార్ తెలిపారు.

పాముకాటుతో వృద్ధుడి మృతి

కాసిపేట, ఏప్రిల్ 11 : ముత్యంపల్లికి చెందిన చొప్పరి బాలయ్య (60) పాము కాటుతో మృతి చెందాడు. దుబ్బగూడెం సమీపంలో మామిడి తోటకు కాపలాగా బాలయ్య పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం అపస్మారక స్థితిలో పడి ఉన్న బాలయ్యను చూసిన కొందరు కుటుంబీకులకు సమాచారం అందించారు. కుటుంబీకులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలోపు మృతి చెం దాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

వాహనాల తనిఖీ


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

భీమారం, ఏప్రిల్ 11: మండల కేంద్రంలో ఎస్‌ఐ రాములు గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా వాహనాల్లో అక్రమంగా డబ్బు, మద్యం తరలకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నగదు, మద్యం, ఇతర వస్తువులు రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ పండుగ

- ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు
- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు


మందమర్రిలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వివేక్


మంచిర్యాల జమామసీదు వద్ద ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, గడ్డం వంశీ


జన్నారం రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఏసీసీ, ఏప్రిల్ 11: జిల్లా కేంద్రంలో రంజాన్ పండుగను ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే కొత్త బట్టలు ధరించి మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇండ్లలో పాయసం, స్వీట్లు, బిర్యానీ, పిండి వంటలు చేసి బంధుమిత్రులకు విందు ఇచ్చారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీలు జిల్లా కేంద్రంలోని క్వారీ రోడ్డులోని ఈద్గా, బస్టాండ్ ఎదురుగా ఉన్న కబరస్థాన్, రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న జమా మసీదులో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి చిహ్నం రంజాన్ పండగ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, మంగీలాల్ సోమాని తదితరులు పాల్గొన్నారు. ఈద్గాలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. విజిత్‌రావు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని పురాణ మసీదు, రాళ్లవాగు, బైపాస్‌రోడ్డు తదితర మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హబీబ్, ఎండీ షాకీర్‌ల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈద్గా వద్ద పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం కమిటీ నాయకులు సోహైల్ ఖాన్, మతిమ్, అర్ఫాన్, ఇబ్రహీం, షఫీ, అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. సీఆర్ క్లబ్, రామన్ కాలనీ రైల్వే బ్రిడ్జి సమీపంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. సీఆర్ క్లబ్ ఈద్గా వద్ద చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. దర్గా ఇమామ్‌లు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మసీద్, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎస్సై స్వరూపరాజ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇళ్లలో ప్రత్యేక వంటకాలు చేసి బంధు వులు, మిత్రులతో కలిసి విందు భోజనం చేశారు. ఎంపీటీసీ కంది హేమలతసతీష్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి రంజాన్ తోఫాలు పంపిణీ చేసి స్థానిక మసీద్‌లో ఇఫార్ విందు ఏర్పాటు చేశారు. దావూద్‌ఖాన్, నిహాల్‌ఖాన్, సాధిక్, సల్మా, జమీర్ పాల్గొన్నారు.

నస్పూర్: నస్పూర్, శ్రీరాంపూర్ ఏరియాల్లో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మసీద్, ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కోటపల్లి: మండలంలోని సూపాక, సర్వాయిపేట, శెట్‌పల్లి తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ పండగను ఘనంగా నిర్వహించారు. మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అస్గర్ మొయినోద్దీన్ పాల్గొన్నారు.

తాండూర్: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే వినోద్‌వెంకటస్వామి పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్, ఎంపీటీసీ సిరంగి శంకర్, జుబేర్, శంకర్, పోశం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. తంగళ్లపల్లి ఈద్గా, తాండూర్‌లోని జామ మసీదులో ముస్లింలు ప్రార్థనలు చేశారు. జడ్పీటీసీ బానయ్య, ఎంపీటీసీలు సూరం రవీందర్‌రెడ్డి,నాయకులు దత్తాత్రేయరావు, దామోదర్‌రెడ్డిలు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

కన్నెపల్లి: మండలంలో రంజాన్ పండగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. కొత్త దుస్తులు ధరించి మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కాసిపేట: మండలంలో రంజాన్ పండగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వేమనపల్లి : నీల్వాయి, ముల్కలపేట, వేమనపల్లి గ్రామాల్లో రంజాన్ పండగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

భీమారం: మండల కేంద్రంలో రంజాన్ పండగను ఘనంగా జరుపుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

హాజీపూర్: మండలంలో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు ఉదయం మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇండ్లలో విందులు చేసుకున్నారు.

చెన్నూరు: పట్టణంతోపాటు మండలంలో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణంలో ముస్లింలు ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బంధు, మిత్రులను ఇండ్లకు పిలిచి విందులు ఇచ్చారు. పలువురు ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులను కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.

జన్నారం: రంజాన్ పండగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మసీదులు, ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కాంగ్రెస్ నాయకుడు పసివుల్లా ఇంట్లో జరిగిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.


మంచిర్యాలలో రంజాన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు


నస్పూర్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు


దండేపల్లిలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

పూర్వ విద్యార్థికి అభినందన

మందమర్రిరూరల్, ఏప్రిల్ 11 : మండలంలోని ఆదర్శ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి అజ్మీర అన్వేష్ ఇటీవల విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఫలితాల్లో సీఐఎస్ఎఫ్ విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించాడని ప్రిన్సిపాల్ జయకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆదర్శ పాఠశాలలో అన్వేష్‌ను అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అన్వేష్ ఆదర్శ పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నాడని తెలిపారు. తండ్రి ఆటో నడుపుతూ అన్వేష్‌ను చదివించాడని, అన్వేష్ కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగం సాధించడాని పేర్కొన్నారు. అన్వేష్‌ను ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు అభినందించారు.



చల్లబడిన వాతావరణం

మంచిర్యాల, ఏప్రిల్ 11: జిల్లాలో గురువారం వాతావరణం కాస్త చల్లబడింది. కాసిపేట మండలంలో గరిష్ఠంగా 40.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదుకాగా, జైపూర్ మండలంలో అత్యల్పంగా 39.4 డిగ్రీలు నమోదయ్యాయి. భీమిని మండలంలో 40.0 డిగ్రీలు, కోటపల్లి మండలంలో 39.9 డిగ్రీలు, భీమారం, బెల్లంపల్లి మండలాల్లో 39.9 డిగ్రీలు, నెన్నెల మండలంలో 39.8 డిగ్రీలు, కన్నెపల్లి మండలంలో 39.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

జంగాంలో తాగునీటి కటకట..

జైనూర్, ఏప్రిల్ 11: మండలంలోని జంగాం గ్రామం మండల కేంద్రం కంటె పెద్దగ్రామం. గ్రామ జనాభా సుమారు 2900మంది ఉంటారు. ఇక్కడ తాగునీటి సదుపాయం కోసం బోరుబావి ఉన్నప్పటికీ చెడిపోయింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరమ్మతుకు నోచుకోవడం లేదు. దీంతో గ్రామప్రజలు తాగునీటి కోసం తహతహలాడుతున్నారు. ప్రస్తుతం తాగునీటిని రాంజీగూడ పాఠశాల వద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రంలో 25మంది చిన్నారులు ఉన్నారు. ఈ కేంద్రంలో ఉన్న చేతిపంపు ఎండిపోవడంతో వారు నీటికోసం చాలా ఇబ్బంది పడుతున్నారు. మధ్యాహ్న భోజనం సమయంలో చిన్నారులు, గర్భిణులకు నీటి సదుపాయం కరువవ్వడంతో వారు చుట్టుపక్కల ఇండ్ల నుంచి నీటిని తెచ్చు కోవాల్సిన దుస్థితి నెలకొంది.


అంగన్‌వాడీ కేంద్రం ఆవరణంలో ఎండి పోయిన చేతి పంపు

వారానికి ఒకసారి మిషన్ భగీరథ నీరు..

మండలంలోని జంగాం సడక్‌గూడలో మిషన్ భగీరథ నీరు వారానికి ఒకసారి మాత్రమే వస్తోంది. దీంతో తీవ్ర నీటిఎద్దడి నెలకొంటుందని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. కాగా వారానికి ఒకసారి మిషన్ భగీరథ నీరు వస్తుండటంతో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీరు సరిపోవడం లేదని వారు పేర్కొంటున్నారు. అయితే రోజురోజు ఎండలు ముదురుతుండటంతో నీటిగోస ఏర్పడుతోందన్నారు. సంబంధిత అధికారులకు ఎంతచెప్పినా పట్టించుకోలేదని సడక్‌గూడ ప్రజలు అంటున్నారు. అధికారులు స్పందించి జంగాం సడక్‌గూడలో నీటి సౌకర్యం కల్పించాలని వారు కోరుతున్నారు.


మరమ్మతుకు నోచుకోని బోరు బావి

బయటకు రావాలంటే భయం..

● ఓవైపు కోతులు.. మరోవైపు కుక్కలు ● రెండింటితో ప్రజలకు తప్పని అవస్థలు

బెజ్జూరు, ఏప్రిల్ 11: మండలంలోని ప్రజలు కోతులు, కుక్కలతో తీవ్రఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో కోతులు, గ్రామాల్లో కుక్కల సంఖ్య గణనీయంగా పెరగడంతో వాటి చేష్టలతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరించడంతో ఆ మార్గాల్లో వెళ్లాలంటే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆయాగ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


బెజ్జూరులో రోడ్డుపై గుంపులుగా ఉన్న కుక్కలు

కుక్కల దాడిలో గాయాలు..

ఇటీవల పాపన్‌పేట గ్రామంలో కుక్కలు దాడిచేయడంతో దాదాపు 10మందికి గాయాలయ్యాయి. నెలరోజుల క్రితం బారేగూడ, పోతేపల్లి, ఎల్కపల్లి బెజ్జూరు గ్రామాల్లో కుక్కలు దాడిచేయడంతో పలువురు తీవ్రంగా గాయపడగా ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నారు. ప్రస్తుతం వివాహాల సీజన్‌కావడంతో వివిధ గ్రామాల నుంచి ఇక్కడికి, ఇక్కడినుంచి ఇతర ప్రాంతాలకు వెళ్తున్న క్రమంలో కుక్కలు దాడి చేస్తున్నాయి. దీంతో గ్రామాల ప్రజలు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. కుక్కలు దాడిచేసి గాయపర్చడంతో ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఆర్థికంగా నష్టానికి గురిచేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.


బైక్‌పై కూర్చుండి టమాట తింటున్న కోతి

కోతుల కిష్కిందకాండ..

ఇక మండల కేంద్రంలో కోతుల కిష్కిందకాండ అంతా ఇంతా కాదు. పాఠశాలకు వెళ్లే విద్యార్థుల నుంచి పనులకు వెళ్లే రైతులు, కూలీలు కోతుల కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మండలకేంద్రంలో దుకాణాల్లో అవిచేసే నష్టం అంతా ఇంతా కాదు. దుకాణదారులపై దాడి చేయడంతో పాటు ఆహార పదార్థాలు, ఇతర సామగ్రిని ఎత్తుకెళ్తున్నాయి. అడ్డొచ్చిన వారిపై దాడిచేసి గాయపరుస్తున్నాయి. దీంతో కోతుల బారినుంచి రక్షించుకు నేందుకు అనేక అవస్థలు పడుతున్నారు. గతంలో పలువురు చిన్నారులపై కోతులు దాడిచేసిన ఘటనలు సైతం ఉన్నా అధికారులు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు. ఇక మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో సంచరిస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పాఠశాలలో విద్యార్థులు భోజనం చేసే సమయంలో కోతులు గుంపులుగా వెళ్లి భయాందోళన కలిగిస్తున్నాయి. అంతే కాకుండా ఇండ్లపై ఎక్కి ఇంటి పైకప్పులను తొలగించి పెంకులు పడేస్తున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. వారసంతలో సైతం క్రయవిక్రయదారుల సామగ్రిని ఎత్తుకెళ్తున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతులు, కుక్కల బారినుంచి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే


ఆసిఫాబాద్‌లో జెండా ఆవిష్కరణ చేస్తున్న మాలీ సంఘం నాయకులు


హైదరాబాద్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 11: దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే అని డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, మాలీసంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి నికోడే రవిందర్, జిల్లా అధ్యక్షుడు నగోశే శంకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావు అన్నారు. గురువారం ఆదిలాబాద్ ఎక్స్‌రోడ్డులో జ్యోతిబాపూలే 197వ జయంతిని మాలీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే ఆశయాల కోసం ప్రతిఒక్కరూ కృషి చేయలన్నారు. అలాగే హైదరాబాద్‌లో జరిగిన వేడుకల్లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొన్నారు. ఆసిఫాబాద్‌లో ఎంపీపీ అరిగెల మల్లిఖార్జున్, జైభీం సేనకమిటీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, మాలీసంఘం నాయకులు అదె బాబురావు, ఆత్మరాం, గుర్నులే నారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకుడు తిరుపతి, జైభీం సేన అధ్యక్షుడు వినోద్, గౌరవ అధ్యక్షుడు అశోక్, లుంబిని దీక్షభూమి అధ్యక్షుడు మనోహర్ పాల్గొన్నారు.

వాంకిడి/జైనూరు/కెరమెరి/బెజ్జూరు/కౌటాల: ప్రముఖ సంఘకర్త, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, సామాజికఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతిని మండలాల్లో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జ్యోతిబాపూలే విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో మాలీ సంఘం నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం నాయుకులు పాల్గొన్నారు. జైనూర్‌లో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కాంబ్లే అన్నారావ్, సంఘంయూత్ అధ్యక్షుడు సిద్ధూ, సోనకాంబ్లే, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు. కెరమెరిలో జరిగిన కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కలాం, జడ్పీటీసీ ద్రుపతా బాయి, ఉత్తంనాయక్, తులసీరాం, పోశెట్టి, శంకర్, బాపూజీ పాల్గొన్నారు. బెజ్జూరులో ఎమ్మెల్సీ దండే విఠల్ జ్యోతి బాపూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో సమియోద్దీన్, మహేష్, రాజన్న, దేవాజీ, షణ్ముఖ, రాజన్న, లచ్చన్న పాల్గొన్నారు. కౌటాలలో మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, గంగారాం, నాందేవ్, ఎస్ నాందేవ్ తదితరులు జెండాను ఆవిష్కరించి కేక్‌ను కట్ చేశారు.

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆమె పూలే ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. దాడానగర్ చౌరస్తాలో విశ్రాంత ఉద్యోగులసంఘం అధ్యక్షుడు ఎం జయదేవ అబ్రహం, కార్యదర్శి శివ ప్రసాద్ మాట్లాడుతూ మహనీయుడి బాటలో అంతా నడువాలన్నారు. కార్యక్రమాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి కూశన్న రాజన్న, సీపీఎం డివిజన్ కార్యదర్శి ముంజం ఆనంద్, కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.


వాంకిడిలో నివాళులు అర్పిస్తున్న అంబేద్కర్, మాలీ సంఘం నాయకులు


కాగజ్‌నగర్‌లో జ్యోతిబాపూలే జయంతిలో పాల్గొన్న పాల్వాయి రాజ్యలక్ష్మి


బెజ్జూరులో పూలే విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్


కెరమెరిలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కుమరం భీం
జిల్లా వార్తలు
8
శుక్రవారం 12 ఏప్రిల్ 2024

జిల్లాలో స్వల్పంగా పెరిగిన ఉష్ణోగ్రతలు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 11: జిల్లాలో గురువారం 40.8డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నాలుగురోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టగా గురువారం జిల్లాలో ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. ఆసిఫాబాద్ మండలంలో 40.8డిగ్రీలు నమోదు కాగా కెరమెరి మండలంలో 40.3డిగ్రీలు, కాగజ్‌నగర్‌లో 40డిగ్రీలు, దహెగాం, రెబ్బెనలలో39.7డిగ్రీలు, సిర్పూర్(టి) మండలంలో 39.6 డిగ్రీలు, తిర్యాణి మండలంలో 39.5డిగ్రీలు, బెజ్జూరు మండలంలో 39.4డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ

● ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు ● ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లింలు



కాగజ్‌నగర్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు



ఆసిఫాబాద్ ఈద్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 11: ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో రంజాన్ పండుగను ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గాలవద్ద ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆయాపార్టీల నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, నాయకులు అబ్దుల్లా, నిసార్, అమర్, తన్వీర్ పాల్గొన్నారు.

వాంకిడి/జైనూరు/సిర్పూర్(యు)/కెరమెరి/బెజ్జూరు/పెంచికలపేట/చింతలమానేపల్లి/కౌటాల/ సిర్పూర్(టి)/లింగాపూర్: రంజాన్ పండుగను గురువారం మండలాల్లో ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అతిథులను ఇళ్లకు ఆహ్వానించి మిఠాయిలు పంపిణీ చేసి నెల రోజులపాటు చేపట్టిన ఉపవాస దీక్షలను విరమించారు. జైనూరులో పేదలకు నూతన వస్త్రాలు, తినుబండారాలు అందజేశారు. ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండేవిఠల్ బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు ఇంతియాజ్‌లాలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సిర్పూర్(యు)లో ముస్లిం సోదరులకు మార్కెట్‌కమిటీ మాజీచైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, మాజీ సర్పంచులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చింతలమానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామంలో కోఆప్షన్ నాజీంహుస్సేన్‌కుఎమ్మెల్సీ దండే విఠల్ కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సిర్పూర్(టి) మండలంలో ఈద్గాల వద్ద వైస్‌ఎంపీపీ సత్యనారాయణ ముస్లింలకు పానియాలు పంపిణీ చేశారు.

కాగజ్‌నగర్/రెబ్బెన: కాగజ్‌నగర్‌లో ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండేవిఠల్, మాజీ ఎమ్మెల్యే కోనేరుకోనప్పతో పాటు ఆయా పార్టీల నాయకులు ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అలాగే మండలంలో కూడా రంజాన్‌పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



ఆసిఫాబాద్‌లో ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ మల్లికార్జున్



కాగజ్‌నగర్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ దండే విఠల్



కాగజ్‌నగర్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న కోనేరుకోనప్ప



వాంకిడిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



జైనూరులో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న మైనార్టీ సోదరులు



సిర్పూర్(యు) శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



కెరమెరి ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

డీసీసీ అధ్యక్షుడికి సన్మానం



విశ్వప్రసాద్‌రావును సన్మానిస్తున్న మాజీఎమ్మెల్సీ పురాణం సతీష్

ఆసిఫాబాద్, ఏప్రిల్ 11: మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఇటీవల కాంగ్రెస్‌పార్టీలో చేరడంతో గురువారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, చరణ్, వసంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్రం సక్కును ఎంపీగా గెలిపించండి

బెజ్జూరు, ఏప్రిల్ 11: బీఆర్‌ఎస్‌పార్టీ ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సక్కును గెలిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. గురువారం మండలంలోని ముంజంపల్లి, బారెగూడ, తదితర గ్రామాల్లో ఆయన ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు ఎంతోఅభివృద్ధి చెందాయని, పెన్షన్లు పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ముంజంపల్లిలో డుబ్బుల జనార్దన్‌పార్టీలో చేరడంతో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలు

జైనూర్, ఏప్రిల్ 11: బీజేపీకి కార్యకర్తలే మూల స్తంభాలని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం బీజేపీ బూత్ కమిటీల సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోడం నగేష్ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమవుతుంద న్నారు. రానున్నపార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎంపీ స్థానాన్ని తప్పక బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జీ కోట్నాక విజయ్‌కుమార్, పార్లమెంట్ కో-కన్వీనర్ మయూర్ చంద్ర, జిల్లా సీనియర్ నాయకుడు ఆత్రం భీంరావ్, మండలపార్టీ అధ్యక్షుడు దౌలత్‌రావ్, పదాధికారులు, బూత్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో గన్‌గోర్ పూజలు

కాగజ్‌నగర్ ఏప్రిల్ 11: కాగజ్‌నగర్ హనుమాన్ ఆలయంలో గురువారం గన్‌గోర్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతుల విగ్రహాలకు పూజలుచేశారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.



గన్‌గోర్ పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ఓటరు నమోదుకు 15 వరకే గడువు



● వజ్రాయుధానికి మరో అవకాశం
● బీఎల్‌వోలు, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు
● ఇప్పటికే గతేడాది కంటే 1,899మంది పెరిగిన కొత్త ఓటర్లు

చింతలమానేపల్లి, ఏప్రిల్ 11: లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. అయితే ఐదేళ్లకోసారి పాలకులను ఎన్నుకునే సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం. ఓటరుగా నమోదుకు 18 ఏళ్లకు అవకాశం కల్పించారు. సాధారణంగా ఓటు నమోదు అనేది నిరంతర ప్రక్రియ. కానీ లోక్‌సభ ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో.. ఈనెల 15వ తేదీ వరకు ఓటు నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చింది. ఇప్పుడు నమోదు చేసు కున్న వారు మే 13న జరిగే లోక్‌సభ పోలింగ్‌రోజు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉన్నది. దీంతో అధికారులు ఓటు నమోదు, విని యోగం పై అనేక అవగాహన కార్యక్రమాలు చేపడ తున్నారు. విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటు నమోదు ఎంతముఖ్యమో, దాని వినియోగం కూడా అంతే ముఖ్యం. మంచి నాయకున్ని ఎన్నుకునే ఒక వజ్రాయుధం ఒక్క ఓటుకే సొంతం.

ఆన్‌లైన్, బీఎల్‌వోల ద్వారా..

ఓటు హక్కు నమోదు కోసం ఆన్‌లైన్‌లో, బీఎల్‌వోలు, తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లోనూ దరఖాస్తులను అందుబాటులో ఉంచారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరు ఓటు నమోదు కోసం వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.స్మార్ట్‌ఫోన్‌లో కూడా వెబ్‌సైట్లో ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నది.

జిల్లాలో పెరిగిన ఓటర్లు..

జిల్లాలో గతేడాది నవంబరు 30న శాసనసభ ఎన్నికల సమయంలో 4,53,538 ఓటర్లు నమోదు చేసుకున్నారు. మళ్లీ ఎన్నికల కమిషన్ కొత్తగా ఓటరు నమోదుకు అవకాశం ఇచ్చింది. అప్పటినుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 8న తుది జాబితాను ప్రకటించింది. దీంతో జిల్లాలో ఓటర్ల సంఖ్య 4,55,438కు చేరింది. అంటే రెండు నెలల వ్యవధిలో జిల్లాలో కొత్తగా 1,899మంది ఓటర్లు పెరిగారు. మే 13న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం మరోసారి నమోదుకు ఈనెల 15 వరకు అవకాశం కల్పించింది. 25న తుది జాబితా ప్రకటించే అవకాశం ఉంది.

జిల్లాలో ఓటర్లు ఇలా..

సిర్పూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,28,855 ఉండగా, పురుషులు 1,14,484మంది, మహిళలు 1,14,359మంది, ట్రాన్స్‌జెండర్లు 12 మంది ఉన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 2,26,582మొత్తం ఓటర్లు ఉండగా, పురుషులు 1,12,510మంది, మహిళలు 1,14,056 మంది, ట్రాన్స్‌జెండర్లు 16మంది ఉన్నారు. జిల్లాలో పురుష ఓటర్లు 2,26,994 మంది, మహిళల ఓట్లు 2,28,415 మంది ఉండగా మొత్తంగా 1421 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు.

ఓబీసీ కార్యవర్గ సభ్యుడికి సన్మానం

దహెగాం, ఏప్రిల్ 11: బీజేపీ ఓబీసీ కార్యవర్గసభ్యుడిగా దహెగాంకు చెందిన కొండ ప్రభాకర్‌గౌడ్ నియామకం కావడంతో గురువారం బీజేపీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఆయనకు జిల్లాఅధ్యక్షుడు కొత్తపల్లిశ్రీనివాస్ నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ,నారాయణ,మల్లేష్,సురేష్,శంకర్‌తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అఖండ హరినామ సప్తాహం

లింగాపూర్ ఏప్రిల్ 11: మండలంలోని మామిడిపల్లి గ్రామపరిధిలోగల వంజరిగూడలో అఖండ హరినామ సప్తాహం కొనసాగుతోంది. ఎనిమిదేళ్లగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వంజరి సంఘం రాష్ట్రగౌరవ అధ్యక్షుడు నాగరగోజే విశ్వంబర్, గ్రామస్థులుతెలిపారు. గ్రామంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భావితరాలకు ఆధ్యాత్మిక మార్గం చూపించాలని ఇలాంటి కార్యాక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నామని వంజారి గూడా గ్రామస్థులు పేర్కొన్నారు.

ఆహ్లాదభరితంగా పాఠశాలలు

● మన ఊరు మన బడితో కొత్త రూపు
● కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ నిధులు మంజూరు చేయాలంటున్న గ్రామస్థులు



పవర్‌గూడలో నిర్మించిన పాఠశాల భవనం



పాఠశాల ఆవరణలో వంటగది, బాత్‌రూం, నల్లాలు

జైనూర్, ఏప్రిల్ 11: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రవేశపెట్టిన మనఊరు మనబడి కార్యక్రమం సత్ఫలితాలిస్తోంది. మండలంలోని ఎస్సీకాలనీ(అర్జున్‌వాడ), పవర్‌గూడ, జామ్ని, పోలాస తదితరగ్రామాల్లో విద్యార్థుల సౌలభ్యం కోసం పాఠశాల భవనాలు, తరగతి గదులు, మంచినీటి సదుపాయం, ప్రహరీలను నిర్మించారు. అప్పటిప్రభుత్వం జైనూరు మండలంలో రూ.2.19 కోట్లతో పాఠశాలభవనాలను నిర్మించింది. అదేవిధంగా విద్యార్థులకు మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించారు. ఇదంతా కూడా మన ఊరు మన బడి లో భాగంగా జరిగిందని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల భవనాలు అత్యంతశుభ్రంగా తయా రుకావడమే కాకుండా పూలతోటలతో సరస్వతీ ఆలయాలు అందంగా మెరుస్తున్నా యని స్థానికులు అంటున్నారు. అదే విధంగా గ్రామాల్లో నిర్వహించే పెండ్లి వేడుకలను సెలవుదినాల్లో పాఠశాల భవనాల్లో నిర్వహిస్తుండటంతో ఆర్థికంగా లబ్ధిచేకూరుతోందని వారంటున్నారు. ఇంతచక్కటి నిర్మాణాలు చేసిన ఐటీడీఏ జూనియర్ ఇంజనీర్ రాథోడ్ ఇందల్‌సింగ్, ఐటీడీఏ పీవో కృషిని గ్రామ స్థులు అభినందిస్తున్నారు. ఇదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడా విద్యకుఅధిక ప్రాముఖ్యత ఇచ్చి విద్యాభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజురు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్యల వలయంలో అగ్నిమాపక కేంద్రాలు

● సిబ్బంది కొరత ● శిథిలావస్థలో భవనాలు
● కొత్త శకటాలు లేక తంటాలు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 11: జిల్లాలో ఉన్న అగ్నిమాపక కేంద్రాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. వేసవిలో అగ్నిప్రమాదాల నివారించడంలో అగ్నిమాపక సిబ్బంది కీలకపాత్ర పోషిస్తారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లో రెండు కేంద్రాలు మాత్రమే ఉన్నాయి. వాటి భవనాలు కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ భవనాలకు మరమ్మతులు కూడా లేవు. దీంతో పగుళ్లు తేలి ఉన్నాయి. కాగజ్‌నగర్ కేంద్రంలో ఏకంగా తాగునీటి వసతి లేదంటే పరిస్థితి ఎంత కష్టంగా ఉందో ఊహించుకోవచ్చు. ఇక సిబ్బంది విషయంలో ఖాళీల కొరత ఉండటంతో ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడి పని ఒత్తిడికి గురవుతున్నారు. కాగజ్‌నగర్ కేంద్రంలో 10మంది ఫైర్ మెన్ ఉండాల్సి ఉండగా, కేవలం నలుగురు మాత్రమే ఉన్నారు. మిగితా ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ముగ్గురు డ్రైవర్లు ఉండాల్సి ఉండగా ఒక డ్రైవర్ మాత్రమే ఉన్నాడు. ఒక ఫైర్ అధికారి కూడా ఇన్‌చార్జీతోనే నడుస్తోంది. ఆసిఫాబాద్‌లో కూడా 10 ఫైర్‌మెన్లకు ఐదుగురు మాత్రమే విధులు నిర్వహిస్తుండగా, ఐదు ఖాళీగా ఉన్నాయి. ఖాళీల కొరత ఉండటంతో ఉన్న సిబ్బంది వంతుల వారీగా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లో మాత్రమే ఫైర్ స్టేషన్లు ఉండటంతో ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించలేక పోతున్నారు. కౌటాలలో మరొక అగ్నిమాపకకేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించినప్పటికీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. కాగజ్‌నగర్ డివిజన్‌లో ఏడు మండలాల్లో ఎక్కడ ప్రమాదం జరిగిన కూడా మంటలను ఆర్పేందుకు కష్టతరమవుతోందని సిబ్బంది పేర్కొంటున్నారు. అలాగే ప్రమాదాలు జరిగినప్పుడు అగ్నిమాపక వాహనంలో నీరు నింపేందుకు కూడా కేవలం ఎస్పీఎం మాత్రమే నీటిని అందజేస్తోందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. వాటర్ ట్యాంక్‌లకు అనుసంధానంగా నీరు నింపేందుకు చర్యలు తీసుకోలేదు. జిల్లాకు మరో అగ్నిమాపక కేంద్రం మంజూరు చేస్తే అన్ని సమస్యలు తీరే అవకాశాలున్నాయి. అగ్నిమాపక కేంద్రాల్లో నెలకొన్న సమస్యలపై కూడా ఉన్నతాధికారులకు నివేదిక పంపించినప్పటికీ ఇంతవరకు పరిష్కారం కాలేదని ఫైర్ సిబ్బంది పేర్కొన్నారు. వర్షాకాలంలో ఈ కేంద్రాల్లోకి పాములు వస్తున్నాయని, దీంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని వారు పేర్కొంటున్నారు.



కాగజ్‌నగర్‌లోని అగ్నిమాప కేంద్రం బోర్డు



తాత్కాలిక షెడ్డులో ఉన్న ఫైర్‌ఇంజన్

ఉన్నతాధికారులకు నివేదికలను పంపించాం..
-మురళీమోహన్ రెడ్డి, ఫైర్‌స్టేషన్ అధికారి

అగ్నిమాపక కేంద్రాల్లో ఉన్న సిబ్బంది ఖాళీలు, భవన స్థితిగతులు, వసతుల ఏర్పాట్లపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. నిధులు మంజూరైతే భవనం మరమ్మతులు, ఇతర పనులు చేసేందుకు వీలుంటుంది.



పూలే ఆశయ సాధనకు పాటుపడదాం

మందమర్రి టౌన్, ఏప్రిల్ 11: ప్రజలసంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహాత్మా జ్యోతిబాపూలే ఆశయసాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఏఐటీయూసీ బ్రాంచికార్యదర్శి సలేంద్రసత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ పేర్కొన్నారు. గురువారం ఏరియాలోని గనులు, డిపార్టుమెంట్ల వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పూలే జయంతివేడుకలకు వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. సింగరేణిలో పూలే వేడుకలు కూడా నిర్వహించాలన్నారు. వచ్చే సంవత్సరం ఈవేడుకలను సంస్థ అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఇంజనీర్లుకృష్ణారెడ్డి, శ్రీనివాస్, సత్యగౌడ్, వర్కుమెన్ ఇన్‌స్పెక్టర్లు ముల్కలపెల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కమిటీలు

మందమర్రిటౌన్, ఏప్రిల్ 11: సింగరేణిలో కార్మికులసమస్యల పరిష్కారానికి మైన్స్, సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేస్తామని గుర్తింపు సంఘం మందమర్రి ఏరియాబ్రాంచ్ సహాయకార్యదర్శి కంది శ్రీనివాస్, సోంశెట్టి రాజేశం తెలిపారు. గురువారం ఏఐటీయూసీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏరియాలోని అన్నిగనులు, డిపార్టుమెంట్‌లలో సమావేశాలు ఏర్పాటు చేసి మెజార్టీ నాయకుల అభిప్రాయాల మేరకు కమిటీలను ఎంపిక చేస్తామని తెలిపారు.